విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 236 | volume: 1, Issue:236 | గురువారం 26 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

# ఆర్టీసీ సమస్యలపై సమీక్ష సమావేశం



**హైదరాబాద్:** ఆర్టీసీకి సంబంధించిన వివిధ అంశాలపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులతో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత వహించగా, సహచర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మహాలక్ష్మి పథకం కారణంగా పెరిగిన ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో అవసరమైన అదనపు బస్సులపై చర్చించారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ పనులు, బస్సుల కొరత, కొత్త బస్సులు అవసరమైన నియోజకవర్గాలపై ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాలకు కొత్త రూట్లలో బస్సులు ప్రారంభించడం, బస్ స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలను కూడా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించాలంటే ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేసి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా నల్గొండ జిల్లాలో ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపర్చేందుకు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా చర్చలు జరిగాయి. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# అంత్యోదయ లక్ష్యంతో

## లబ్ధిదారులకు సహాయం యోగి ఆదిత్యనాథ్



**లక్నో:** సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తి అభ్యున్నతే డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ దిశగా బహ్రైచ్ జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సహాయం అందజేశారు. బహ్రైచ్ జిల్లాలో ప్రతికూల పరిస్థితుల్లో జీవిస్తున్న 118 మంది లబ్ధిదారులకు పునరావాస నిధులు, వ్యవసాయ భూమి, ఇతర ఆస్తుల సమాన విలువతో కూడిన రూ. 21.55 కోట్లకు పైగా సహాయాన్ని పంపిణీ చేసినట్లు సీఎం తెలిపారు. ఈ సహాయం ద్వారా లబ్ధిదారుల జీవన స్థితి మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 136 కుటుంబాలకు ముఖ్యమంత్రి గృహ పథకం కింద ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మాణానికి అవసరమైన భూమి పట్టాలను కూడా పంపిణీ చేశారు. గృహ వసతి కల్పనతో పాటు ప్రాథమిక సదుపాయాలు అందించడం ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పేదలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేయాలని ప్రభుత్వ యత్నమని తెలిపారు. లబ్ధిదారులందరికీ అభినందనలు తెలియజేసిన సీఎం, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### కైగా యూనిట్లు 5 & 6లో రికార్డు స్థాయి

# నిర్మాణ పురోగతి



**న్యూఢిల్లీ:** కైగా అణు విద్యుత్ ప్రాజెక్టు యూనిట్లు 5 మరియు 6లో నిర్మాణ పనుల్లో విశేష పురోగతి నమోదైంది. 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు ప్రెషరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్ల నిర్మాణంలో భాగంగా, ఒకే నెలలో 26,700 క్యూబిక్ మీటర్ల కాంక్రీటింగ్ పూర్తి చేసి దేశంలోనే కొత్త రికార్డు సృష్టించారు. ఈ భారీ స్థాయి కాంక్రీటింగ్ పనులు అణు విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ రంగంలో ఒక కొత్త ప్రమాణంగా నిలిచాయని అధికారులు తెలిపారు. సమగ్ర ప్రణాళిక, ఆధునిక సాంకేతిక సదుపాయాలు, క్షేత్రస్థాయి సమన్వయంతో ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేగం, నాణ్యత రెండింటినీ సమన్వయంతో కొనసాగించడం ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. భారీ స్థాయిలో పనులను సమర్థంగా నిర్వహించే సామర్థ్యం ఈ ప్రాజెక్టు బృందానికి ఉందని ఈ మైలురాయి స్పష్టం చేస్తోంది. తదుపరి దశలో మరింత వేగంగా పనులు పూర్తి చేసేందుకు అదనంగా 120 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బ్యాచింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా నిర్మాణ పనుల వేగం మరింత పెరగనుంది. కైగా యూనిట్లు 5 మరియు 6 దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి దిశగా ఈ ప్రాజెక్టు మరో ముందడుగుగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# శాసనసభలో 'వందేమాతరం' వివాదం



**హైదరాబాద్:** తెలంగాణ శాసనసభలో 'వందేమాతరం' గీతాన్ని బహిష్కరించిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు ఎన్ రామ్‌చందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సభలో జరిగిన ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ వంటి ప్రజాస్వామ్య వేదికలో జాతీయ గీతాన్ని అవమానించే విధంగా ప్రవర్తించడం అనేది తగదని రామ్‌చందర్ రావు అన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యేల ప్రవర్తన దేశభక్తి భావనలను దెబ్బతీసే విధంగా ఉందని విమర్శించారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సభలో క్రమశిక్షణను కాపాడటం స్పీకర్ బాధ్యత అని, ఈ నేపథ్యంలో సంబంధిత ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నియమాలు, సంప్రదాయాలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా పేర్కొన్నారు. జాతీయ గౌరవానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదని రామ్‌చందర్ రావు స్పష్టం చేశారు. 'వందేమాతరం' గీతం దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. శాసనసభలో జరిగిన ఈ ఘటనపై ప్రభుత్వం, సంబంధిత వర్గాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# ఆధునిక యుద్ధంలో సోషల్ మీడియా పాత్రపై సైన్య శిక్షణ



**న్యూఢిల్లీ:** ఆధునిక యుద్ధంలో సోషల్ మీడియా ప్రాముఖ్యతపై భారత సైన్యం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. వెస్ట్రన్ కమాండ్ ప్రధాన కార్యాలయానికి చెందిన కల్నల్ జీఎస్ ఐడబ్ల్యూ, ఆర్మీ వార్ కాలేజీలో ఇన్ఫర్మేషన్ వార్‌ఫేర్ కోర్సు చేస్తున్న స్టూడెంట్ అధికారులకు గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా డిజిటల్ యుగంలో యుద్ధ వ్యూహాలపై కీలక అంశాలను వివరించారు. సోషల్ మీడియా వేదికలు ఆధునిక యుద్ధంలో ఎలా ప్రభావం చూపుతున్నాయో లెక్చర్‌లో వివరించారు. సమాచారాన్ని ఎలా రూపొందించాలి, ప్రచారం చేయాలి, ప్రత్యర్థి కథనాలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమాచార రంగంలో ఆధిపత్యం సాధించడం ఎంత ముఖ్యమో అధికారులకు అవగాహన కల్పించారు. ఇన్ఫర్మేషన్ వార్‌ఫేర్‌లో సోషల్ మీడియా ఆల్గోరిథంల పాత్రపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆల్గోరిథంలను అర్థం చేసుకుని వాటిని సమర్థంగా వినియోగిస్తే ప్రభావాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. డిజిటల్ వేదికల ద్వారా ప్రభావాన్ని విస్తరించడం, వ్యూహాత్మక ఆధిక్యం సాధించడం వంటి అంశాలను వివరించారు ప్రస్తుతం యుద్ధాలు కేవలం భౌతిక రంగంలోనే కాకుండా సమాచార రంగంలో కూడా జరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా అభిప్రాయాలను ప్రభావితం చేయడం, ప్రజల మనోభావాలను మార్చడం వంటి అంశాలు కీలకంగా మారుతున్నాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అధికారులకు ఆధునిక యుద్ధ విధానాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని సైన్య వర్గాలు వెల్లడించాయి. భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ వార్‌ఫేర్‌లో మరింత నైపుణ్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

## యుద్ధ ప్రభావం బీర్ల ధరల పెరుగుదలకు సంకేతాలు



**న్యూఢిల్లీ:** ఇరాన్ ఇజ్రాయెల్ అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే చమురు సరఫరాపై ప్రభావం చూపిన ఈ పరిణామాలు, త్వరలో ఎరువులు, ఔషధ రంగంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మరో కీలక అంశంగా బీర్ల ధరల పెరుగుదల కూడా చర్చనీయాంశంగా మారింది. యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ రవాణా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడటం ప్రధాన సమస్యగా నిలిచింది. బీర్ల తయారీలో ఉపయోగించే గ్లాస్ బాటిల్స్, అల్యూమినియం క్యాన్లకు అవసరమైన ముడిసరకులు విదేశాల నుంచే దిగుమతి అవుతాయి. ప్రస్తుతం రవాణా నిలిచిపోవడంతో ఈ సరఫరా వ్యవస్థ దెబ్బతింది. దీంతో తయారీ సంస్థలు ముడిసరకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్యాస్ సరఫరా లోపంతో ఈ వస్తువులను తయారు చేసే సంస్థలు ఉత్పత్తిని తగ్గించడంతో సమస్య మరింత తీవ్రమైంది. వేసవి కాలం కావడంతో బీర్లకు డిమాండ్ పెరిగిన సమయంలో ఈ పరిస్థితి పరిశ్రమకు పెద్ద సవాలుగా మారింది. అంతర్జాతీయ పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు దేశీయ మార్కెట్‌పై ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## జాలిగామలో శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**–ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ సునీత ఆంజనేయులు గౌడ్ ....**

**గజ్వేల్ మార్చ్ 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శ్రీ సీతారామ



లక్ష్మణ భక్తాంజనేయ, గణపతి, నందీశ్వర, రామలింగేశ్వర స్వామి, నవగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారాముల వారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని తెలిపారు, శ్రీ సీతారామ ఆలయ కమిటీ, భక్త బృందం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం మార్చి 27, శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యానికి జాలిగామ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

## జాలిగామలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు



**గజ్వేల్ మార్చ్ 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ, గణపతి, నందీశ్వర, రామలింగేశ్వర స్వామి మరియు నవగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ సీతారామ ఆలయ కమిటీ, భక్త బృందం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మార్చి 23 నుండి 25 వరకు ఈ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం (మార్చి 24) ఉదయం 9 గంటల నుండి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం ఆవాహిత దేవత పూజ, జానాది వాసం, ఆవాహిత దేవత హవనం, మూలమంత్ర హవనం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు స్వామివార్లకు మహాభిషేకం, చతుర్వద బలి కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4 గంటల నుండి శయ్యాధి వాసం, పుష్ప ఫలాది వాసాలు, అధివాస హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేయనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం మార్చి 27, శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యానికి జాలిగామ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**–గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి....**

**–వార్డు కౌన్సిలర్ తూము మధు...**



**వేములవాడ మార్చి 25 (మన వార్త )**అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు ప్రజలను కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిశు సంక్షేమ అభినయ్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డులోని అంగన్వాడీ బడి లో పిల్లల వారోత్సవాల సందర్భంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం, చిన్న పిల్లలకూ అన్న ప్రాసన చేశారు. పుట్టిన ప్రతి శిశు రెండు సంవత్సరాలు ప్రతి రోజు 16 కోడిగుడ్ల తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ వచ్చి ప్రతి రోజు ఒక కూర అన్నము ఒక ఎగ్ తిని వెళ్ళాల నీ సూచించారు. ప్రతి నెల వాతావరానికి పరిస్థులకు అనుగుణంగా పిల్లలకు గర్భిణీ స్త్రీ లకు పోష్టికాహారం అందిస్తున్నారు. 14 వార్డులో 95 మంది పిల్లలు ఉన్నట్లు అంగన్వాడి ఇంచార్జ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది మరి ఈ కాయక్రంమలో వార్డు అధికారి పరుశురాం, అంగన్వాడీ టీచర్ శారదా, మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

## స్థానిక గ్రామపంచాయతీ సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు

**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట మార్చి 25** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్లలో బిఎ చదువుతున్న విద్యార్థులు స్థానిక గ్రామపంచాయతీ నీ దర్శించి గ్రామపంచాయతీ నిర్మాణం అధికార విధులు ఆలయ వనరులు గురించి వివరంగా గ్రామపంచాయతీ ఈవో గారైన వినీల్ రెడ్డి గారి నుండి క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మా నర్సాగౌడ్ గారికి ఈవో వినయ్ రెడ్డి గారికి రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు అనంతరం అర్థశాస్త్ర అధ్యాపకులు బి శ్రీనివాస్ మరి చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న యూనియన్ బ్యాంక్ ని దర్శించి బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించి బ్యాంకు పనితీరు, ఖాతాలు, వివిధ రకాల లోన్లు ప్రత్యేకించి స్టూడెంట్ లోన్ గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర పర్యటన విద్యార్థుల యొక్క పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానానికి తోడ్పడుతుందని అధ్యాపకులు తెలియజేశారు

## కొండూరి రవీందర్ రావు ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**మన వార్త ప్రతినిధి / గంభీరావుపేట మార్చి 24** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాబార్డ్ చైర్మన్ గా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొండూరి రవీందర్ రావు మొట్టమొదటిసారి గంభీరావుపేటకు విచ్చేసిన సందర్భంగా వారిని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ ఉపసర్పంచ్ శివంది దేవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు శేరిపిల్లి రాజేందర్ కుడుకల తిరుపతి లు వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెన్షన్ యాక్ట్-2025 రద్దు చేయాలి..

**–తహసిల్దార్కు రిటైర్డ్ ఉద్యోగుల వినతిపత్రం...**

**ఇల్లంతకుంట,మార్చి 25 (మన వార్త ప్రతినిధి):**లోకసభలో ఆమోదం పొందిన పెన్షనర్లకు సంబంధించిన



యాక్ట్-2025ను రద్దు చేయాలని కోరుతూ ఇల్లంతకుంట మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు బుధవారం తహసిల్దార్ ఎంఏ ఫారుక్కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు టి మోహన్ రెడ్డి మాట్లాడుతూ,యాక్ట్-2025 అమల్లోకి వస్తే పెన్షన్ దారులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.ఈ చట్టాన్ని అమలులోకి తేవకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు టి మోహన్ రెడ్డి,స్టేట్ కౌన్సిలర్ కట్ట నరసింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి కె రాజయ్య,ఉపాధ్యక్షులు జలపతి రెడ్డి,సాదుల అరుణ,కోశాధికారి ఎస్ మల్లేశం,ఎస్ రామయ్య,చిట్టి బాల్రెడ్డి,కే మోహన్ రెడ్డి,మైసయ్య,షాబుద్దీన్,శ్రీహరి,పి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట..

**–సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా...**

**ఇల్లంతకుంట,మార్చి 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని శ్రీ సీతారాముల




శివాంజనేయ దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే గణపతి పూజలు,ప్రత్యేక హోమాలు నిర్వహించారు.వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య గ్రానైట్తో రూపొందించిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా గ్రామం మరియు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దర్శించుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది.గ్రామానికి చెందిన అనుపురం రంగాచారి,ఎంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అనుపురం విశ్వరూప చారి□అరుణ,అనుపురం భాస్కరాచారి□సురేఖ,అనుపురం షణ్ముఖ చారి□అనిత,అనుపురం అశోక చారి□వందనాలు కలిసి ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేశారు.వేద పండితులు చెరుకు పవన్ శర్మ, శేషం మురళీ మోహన చార్యులు,శ్రీహర్ష,శ్రీచక్ర ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,మహిళలు,హనుమాన్ మాలాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం,ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేసిన దాతలను గ్రామస్తులు అభినందించారు.

## అర్ధరాత్రి అరెస్టులు అప్రజాస్వామికం...

**–విద్యా సమస్యలు లేవనెత్తితే నిర్బంధాలు: ఏఐఎస్ఎఫ్....**

**ఇల్లంతకుంట,మార్చి 25 (మన వార్త ప్రతినిధి):**విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో




నిర్వహించనున్న 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం నేపథ్యంలో జిల్లా నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు.బుధవారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడిచినా హామీలు అమలు కాలేదని విమర్శించారు.పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు.సంక్షేమ హాస్టళ్లలో డైట్,కాస్మోటిక్ చార్జీలు ఆలస్యంగా విడుదలవుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పలు హాస్టళు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని,వాటికి సొంత భవనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు ఎక్కడ ఉందని ప్రశ్నించారు.విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.విద్యారంగ సమస్యలపై ఉద్యమం చేపడితే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సరికాదని అన్నారు.అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ముందస్తు అరెస్టుల్లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య,బండారి చందు గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దొమ్మరి శ్రీహరి తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

## మంజీరా పాఠశాలలో ఘనంగా పట్టభద్రుల ఉత్సవ వేడుక...




**రామాయంపేట మార్చి 25 (మన వార్త ప్రతినిధి)** రామాయంపేట పట్టణంలోని మంజీరా పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక (పట్టభద్రుల ఉత్సవం) అత్యంత వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్, డిప్యూటీ ఖీతీశీ శ్రీనివాస్, పాల్గొన్నారు .చిన్నారి విద్యార్థులు పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్య ఒకటో తరగతిలోకి అడుగుపెట్టడం వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే తమ పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ తెలియజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో చేయడం దీనికి సహకరించడం చిన్నారులను చూస్తే చాలా ఉత్సాహంగా అనిపిస్తుందని ఎఫ్ ఆర్ వో గారు తెలియజేయడం జరిగింది. వాసవి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలు చేసిన ప్రాజెక్టులు, ఆక్టివిటీలు ఫ్రెండ్స్ తో గడిపిన క్షణాలు పిల్లలందరూ రైమ్స్ రూపంలో నృత్యాల రూపంలో పాటల రూపంలో స్టేజి పైన ప్రదర్శించడం ఆరు సంవత్సరాల వయసులోనే అత్యద్భుతంగా నిర్భయంగా స్టేజి పైన ఉపన్యసించడం అనేది నిజంగా వారి యొక్క గొప్పతనమని చెప్పడం జరిగింది. వారి విజయానికి కారణం ఉపాధ్యాయులు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులు అని ఈ సందర్భంగా పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మరియు గ్రాడ్యుయేషన్ అనేది కొత్త జీవితానికి ఆరంభంగా ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ లోకి అడుగుపెడుతూ నిరంతర అభ్యాసం మరియు నిజాయితీ సమయస్ఫూర్తి క్రమశిక్షణ ఎంత ఎత్తుకు ఎదిగినా క్రమశిక్షణతో నైతిక విలువలతో ముందుకెళ్లాలని, సమాజానికి సేవ చేయడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని,మా దగ్గరికి వచ్చే పిల్లలందరికీ ఈ నైతిక విలువలని నేర్పించడం **come to learn Go to serve** సమాజానికి సేవ చేయాలని చదువుకున్న చదువు కేవలం ఉన్నతికి కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేటటువంటి విధంగా ఉండాలని, ఏ రంగంలో స్థిరపడిన ఆ రంగంలో అత్యుత్తమ స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ విజయాల ద్వారా మరింత గొప్పగా నిలబెట్టాలని ఆశిస్తూ ఈ సంస్థకు మీ విజయాలు మాకు ఆనందాన్నిస్తాయని, మీ భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని మీ కలలన్నీ నిజం కావాలని మనస్పూర్తిగా చిన్నారులను ఆశీర్వదిస్తున్నామని. చదువు చేదుగా ఉంటుంది కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడు తీయగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. మాకు సహకరించినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, తల్లిదండ్రులకు, పత్రికా విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, వాసవి, భావన, ప్రజ్ఞ ,శ్రీజ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ....**

**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి)**అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం




చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ అంగన్వాడి-2 కేంద్రంలో బుధవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లవెంకయ్య పల్లి సర్పంచ్ మేడుదుల నాగలక్ష్మి-ఐలయ్య,మొలంగూర్ సర్పంచ్ పూదరి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ గురించి మరియు గర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించారు.రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మొలంగూర్ ఉప సర్పంచ్ దండు రాజేష్,నల్లవెంకయ్య పల్లి ఉప సర్పంచ్ పొద్దుటూరి కొండాల్ రెడ్డి,ఏఎన్ఎం గీత,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,ఆశాలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

**-వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో...**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం...**

**ఎల్లారెడ్డిపేట, మార్చి 25: (మన వార్తా ప్రతినిధి)**దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు బాల్రెడ్డి గుర్రాల రాజు రెడ్డి గూడ విజయ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి ఎస్కే గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# బాల బాలల భద్రత మన అందరి బాధ్యత




**ములుగు జిల్లా మార్చ్ 25 మనవద్ద ప్రతినిధి** గోవిందరావుపేట మండలంలో జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపీడీవో మమత అధ్యక్షతగా ఎంపీడీవో కార్యాలయంలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులందరూ హాజరై, పిల్లల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమత మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తే సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు. అందుకోసం ప్రతి నెల విసిపిసి సమావేశాలను నిర్వహించాలని,పిల్లలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు112 నంబర్లకు ఫోన్ చేస్తే పిల్లల సమస్యలు పరిష్కారమవుతాయని,ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్,బడి మానేసిన పిల్లలు వంటి సమస్యలపై చర్చించి, ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోవిందరావుపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఇప్పటికే 10 గ్రామపంచాయతీలలో విసిపిసి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ,ఎస్ ఐ నాగరాజు,ఎం ఈ ఓ దివాకర్, సూపర్వైజర్లు, డి సి పి యు నుండి జ్యోతి,చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్, ప్రథమ్ ఎన్జీవో నుండి అనిల్,కిషోర బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షల బీమాతో పేద కుటుంబాలకు భరోసా...

**-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చారిత్రాత్మకం:బత్తిని శ్రీనివాస్ గౌడ్....**

**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్ లో ప్రజలకు పలు నూతన పథకాలలో ఆకర్షవంతమైనటువంటి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఉచిత పథకం తీసుకురావడం,ఈ పథకానికి బడ్జెట్ ప్రతిపాదనలో రూ.4 వేల కోట్లు కేటాయిస్తూ రాష్ట్రంలో సుమారు 1కోటి 15 లక్షల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,ఈ నూతన పథకం సామాజిక న్యాయం,సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పేద,ధనిక,మధ్యతరగతి అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమాను కుటుంబంలో కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఆర్థిక విపత్తులో చిక్కకుండా ఆ కష్ట పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా నూతన పథకం ద్వారా రూ.5 లక్షల రూపాయలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తూ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1 కోటి 15 లక్షల కుటుంబాలకు వర్తించే ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత నూతన బీమా పథకాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయం అని ఉద్ఘాటించారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి గ్రామం,పట్టణాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా పథకం పూర్తిస్థాయిలో అందచేయడం చరిత్రలో నిలిచిపోయే అంశమని పేర్కొన్నారు. ఈ పథకానికి విధి విధానాలను రూపకల్పన చేస్తూ దేశంలోనే చారిత్రాత్మక పథకంగా నిలిచిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ ఉచిత బీమా నూతన పథకం ఎంతో హర్షనీయం అని ఆయన అన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట మార్చి 25 (మన వార్తా ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజ్ యాదవ్, వీరితోపాటు ప్రజా ప్రతినిధులు మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మడి నరసయ్య, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం గౌస్ , గ్రామ శాఖ అధ్యక్షులు గురక పరుశరాములు యాదవ్, వార్డు మెంబర్లు పంతంగి అశ్విని, తెడ్డు అనిత, పంతంగి సతీష్, బండారి బాల్రెడ్డి రేవంత్ రెడ్డి సైన్యం గూడ విజయ రెడ్డి గుర్రాల రాజు రెడ్డి రొడ్డ రామచంద్రం వంగ మల్లారెడ్డి, తిప్పర వేణి ఎల్లం, వట్టెల రాములు, పాతూరి వెంకట్ రెడ్డి, అనింగారి రాజు, తిరుపతి కార్తీక్ , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# గవలపల్లిలో తైబజార్ వేలం...

**చిన్న శంకరంపేట మార్చి 25 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ సిద్ధిరాములు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో కై బజార్ వేలంపాటను నిర్వహించారు గ్రామానికి చెందిన 9 మంది వేలం పాటలో పాల్గొనగా 3 లక్షల 44 వేల రూపాయలకు సుధాకర్ అనే వ్యక్తి వేలం పాటలో కైవసం చేసుకున్నారు, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తైబజార్ వేలంపాట నిర్వహించడం జరిగిందని 2026, 27 ఆర్థిక సంవత్సరం గాను వేలంపాట నిర్వహించగా 3లక్షల 44 వేల రూపాయలకు సుధాకర్ అనే వ్యక్తి కైవసం చేసుకోవడం జరిగిందని, ఇట్టి డబ్బులను రెండు విడుతలగా చెల్లించాలని సూచించడం జరిగిందని చెల్లించకపోతే వేలశీను రద్దుచేసి వేరే వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధిరాములు, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, యాదవరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# చెత్త బుట్టల పంపిణీ, పట్టణ ప్రణాళిక పనుల్లో పక్షపాత వైఖరి

**- పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు.**

**గజ్వేల్ మార్చ్ 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సామాన్య ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు కేవలం ఒక వర్గానికే అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు. మున్సిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకవర్గం రూ. 10 లక్షలు, ప్రస్తుత పాలకవర్గం రూ. 5 లక్షలు.. మొత్తంగా రూ. 15 లక్షల వ్యయంతో పట్టణంలో చెత్త బుట్టల పంపిణీ చేపట్టాలి. అయితే, ఈ పంపిణీ ప్రక్రియ అత్యంత అస్తవ్యస్తంగా సాగుతోందని, కేవలం బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే వీటిని అందజేస్తున్నారని, పార్టీ కార్యకర్తలే వీటిని తమకు నచ్చిన వారికి పంచుకుంటున్నారని, వార్డులోని సామాన్య ప్రజలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓనర్లకే కాకుండా, వార్డుల్లో నివసిస్తున్న అద్దెదారులకు సైతం చెత్త బుట్టలు అందజేయాలని, వార్డులో ఉన్న ప్రతి ఇంటికి ఇవి చేరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల పట్టణ ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా వార్డుల్లోని అన్ని పరిసరాలను శుభ్రం చేయాల్సి ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో కేవలం గత పాలకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తల ఇండ్ల వద్ద మాత్రమే శుభ్రం చేస్తున్నారని, సామాన్య ప్రజలు నివసించే వీధులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, వార్డుల వారీగా పంపిణీ మరియు పారిశుధ్య పనుల్లో జరుగుతున్న లోపాలపై ఈ రోజే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. పక్షపాతం లేకుండా ప్రతి పౌరుడికి ప్రభుత్వ సౌకర్యాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారన్నారు.



# వినియోగించలేని పాత వస్తువులు వేలం

**జహీరాబాద్, మార్చి 25 (మన వార్త):** హాస్టల్ కు సంబంధించి వినియోగించలేని పాత వస్తువులు ఈ నెల 30 సోమవారం ఉదయం 10 గంటలకు తమ విద్యా సంస్థ ఆవరణలో బహిరంగ వేలం వేయబడునని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, మరియు కళాశాల సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్, హోతి కె ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ట్రై సొసైటీ హైదరాబాద్ కార్యదర్శి ఆదేశాల మేరకు, తమ సంస్థలో ఉపయోగించలేని, మరమత్తులు చేయలేని పాత అల్మారాలు, టేబుల్లు, బెంచీలు, స్టీల్ పాత్రలు, ప్లాస్టిక్ కుర్చీలు, కంప్యూటర్లు వేలం ద్వారా విక్రయించ బడునని పేర్కొన్నారు. నమోదిత స్క్రాప్ వ్యాపారులు, ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొని స్క్రాప్ వస్తువులను సొంతం చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బాల సదన్ నుసందర్శించిన జిల్లా కోర్టు కార్యదర్శి...



**-బాలికలతో ముఖాముఖిలో పాల్గొన్న మాధవి లత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 25** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు , సంస్థ కార్యదర్శి వి. మాధవి లత భువనగిరి పట్టణ బాలసదన్ ను బుధవారం రోజు సందర్శించారు. బాల సదన్ లోని బాలికలతో ముఖాముఖి జరిపి వారికి కల్పిస్తున్న వసతులను పరిశీలించి, బాల సదన్ లోని సిబ్బందితో మాట్లాడుతూ బాలికలకు మంచి వసతులతో ఆశ్రమ నిర్వహణ చేయాలని , వారి ఆరోగ్యముపై తగు జాగ్రత్తగా వ్యవహరించాలని , వారి అభిరుచుని బట్టి ఆటలు , పాటలు , చిత్రలేఖనం , వ్యాసరచన , ప్రసంగం అంశాలలో , జీవిత నైపుణ్యాలలో మంచి శిక్షణ కల్పించేలా చర్యలను శాఖ పరంగా పరిమితులను అనుసరించి తీసుకోవాలని బాలసదన్ సిబ్బందికి తగు సూచనలు చేసారు.

# రామయంపేట అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం...

**-మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్త....**

**రామయంపేట మార్చి 25 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని ఎన్నికల సమయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు వార్డులలో పర్యటించడం జరుగుతుందని కౌన్సిలర్ గజవాడ నాగరాజు తెలిపారు, రామాయంపేట మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు వైస్ చైర్మన్ నవనీత గణేష్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు సమస్యల పరిష్కరణ కోసం ఒకటి మరియు ఆరవ వార్డులలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సిసి రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై వార్డు ప్రజలు పాలకవర్గానికి తెలియజేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలకవర్గం కృషి చేస్తుందని రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని 12 వార్డులలో సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల ఆదేశాల మేరకు వార్డులలో పర్యటించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు, రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ కర్తవ్యం అని వారన్నారు, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ నవనీత గణేష్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...

**-జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఎం.డి అవేస్ చిస్తి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 25** సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ చేయమని అన్ని వర్గాలకు సుమోచిత న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎం.డి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి అన్నారు. బుధవారం రోజు భువనగిరి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన వారికి మరియు నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన దళిత మైనార్టీ వర్గాల ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో దళిత మైనార్టీ వర్గాలకు చెందిన ప్రతినిధులకు సముచిత స్థానం ఇవ్వడం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దక్కు తుందని , దేశంలో విద్వేషపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని మత తత్వ శక్తులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలోని ప్రజలంతా కులాలకు మతాలకు అతీతంగా లౌకిక భావనతో పనిచేయాలని అన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపికైన చుక్క స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఎండి మజార్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎండి అబేధాలు ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల కౌన్సిలర్ గా గెలుపొందిన ఎస్సి , మైనారిటీ కౌన్సిల్లోర్ లను సైతం సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బట్టు రాంచంద్రయ్య , బాబు రావు , హరిప్రసాద్ , మజహార్ , ఆబెద్ , చుక్క స్వామి , షఫీక్ అహ్మద్ , బబ్లు , జహంగీర్ , అక్తర్ బుర్హన్ , విగ్నేష్ , బొంత నర్సింహా , ఈరపాక నర్సింహా , కొల్లూరి రాజు , పడిగేలా ప్రదీప్ , షరీఫ్ , ఇబ్రహీం , ముత్తు , రాషెద్ , శంకర్ , యాదగిరి , అశోక్ , అతహార్ , గోపి , ప్రకాష్ , ఇజాజ్ , సమీర్ , అఫ్రోజ్ , ఇంతియాజ్ , అజర్ , పప్పు , ఇస్తియాక్ , యునుస్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధ దంపతులను చితకబాది బంగారం దోచుకెళ్లిన దొంగలు...



**చిన్న శంకరంపేట మార్చి 25 ( మన వార్త (ప్రతినిధి)** మిట్ట మధ్యాహ్నం వేళ వృద్ధులు అని కనికరం లేకుండా ఇంట్లో చోరబడి ఒంటరిగా ఉన్న వృద్ధులపై ద్విచక్రా వాహనం పై వచ్చి రాడ్ తో దాడి చేసి బంగారం ఎత్తుకు వెళ్ళిన ఘటన మెదక్ జిల్లాలో సంచలనం సృష్టించింది జంగరాయి గ్రామంలో నిఘా నేత్రలు పని చెయ్యడం లేదు. గ్రామంలొ ఎవరు లేరని అదను చూసి దొంగతనానికి పాల్పడ్డ సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం లో జంగరాయి గ్రామంలొ చోటు చేసుకుంది. -చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో బుధవారం దారుణం చోటుచేసుకుంది. ఇంట్లోని వారంతా ఒక ఫంక్షన్ కి వెళ్లగా సాలె అంజయ్య, సావిత్రి అనే ఇద్దరు వృద్ధ దంపతులు ఒంటరిగా ఉన్నారు. ఇదే క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఇంట్లోకి చొరబడి వృద్ధులపై దాడి చేసి ఒంటిపై ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు నగలను ఎత్తుకొని పరారయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ వృద్ధ దంపతులను స్థానికులు మెదక్ జిల్లా కేంద్ర ములోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు, మండలంలోని పలుచోట్ల పోలీసులు తనిఖీలు చేపట్టారు దీంతో మండలంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో త్రైత శకం కాలసూచిక ఆవిష్కరణ

**-ఎల్కతుర్తి మండల ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ...**

**ఎల్కతుర్తి, మార్చి 25 మన వార్తా ప్రతినిది** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో



కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. విజయకుమార్ త్రైత శకం కాలసూచికను ఆవిష్కరించారు. అని ఎల్కతుర్తి మండల ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి అధ్యక్షులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైత శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా, సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా ఎలా మారిందో అర్థసహితంగా వివరించారని స్వామివారిని కొనియాడారు. అలాగే చైత్రమాసం నుంచి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా కాలసూచిక రూపొందించబడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సి హెచ్ రవి, సూపరింటెండెంట్ కే శ్రీనివాస్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ అనురాగ్, జూనియర్ అసిస్టెంట్ కే రమేష్, టైపిస్ట్ ఆర్ రజిని, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దంతేపల్లిలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం...

**-కాంగ్రెస్కు చెందిన పలువురు నాయకులు బి ఆర్ ఎస్ లో చేరిక...**

**రామాయంపేట మార్చి 25 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో బుధవారం



బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కీసర స్వామి, చాకలి రాములు, కీర్తి స్వామి, గొల్ల స్వామి, కీసర ఆశయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పద్మా దేవేందర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీహార్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి పార్టీ తరపున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా ఎప్పుడు ఫోన్ చేసినా తాను అందుబాటులో ఉంటానని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ఆమె తెలిపారు, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, గ్రామ అధ్యక్షుడు సంతోష్, సిద్దయ్య, నాగేశ్వరరావు, నవీన్, సాయిలు, మాల సాయిలు, మస్కూరి సాయిలు, నక్కుర్తి స్వామి, గొల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సురేష్, దేవేందర్, పర్వతాపూర్ మాజీ సర్పంచ్ స్వామి, కిషన్ తండా మాజీ సర్పంచ్ సుభాష్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు...






**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 25** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి చేనేతకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో , ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం , టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్ , చేనేత వృత్తిదారుల ఇండ్లను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ టీం తో కలిసి పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి అక్కడ జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తదుపరి పోచంపల్లి చేనేత సహకార సంఘం సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం , వారి స్థితిగతులు , సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ , అభివృద్ధి కార్యక్రమాలపై కీలక సూచనలు చేశారు. టూరిజం , చేనేత రంగాల అభివృద్ధి ఒకదానికొకటి అను సంధానమై ఉండేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు. పోచంపల్లిని టూరిజం , చేనేత కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ ఏ.డి ఎ.శ్రీనివాస రావు , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో భాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకు న్యాయం చేయాలి...

**-మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నిరసన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 25** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వయం



సహాయక సంఘాల మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం వద్ద నిరసన చేపట్టడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం నేతృత్వంలో బుధవారం రోజు బాధిత మహిళలతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహిళలకు అందాల్సిన ఆర్థిక సాయం , రుణ సౌకర్యాలు , ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందకపోవడానికి స్థానిక అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపించారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి , బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను వెంటనే అందజేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటం చేపడుతామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, కౌన్సిలర్లు వంగేటి సుచరిత, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్ నగేష్, మాజీ కౌన్సిలర్లు నల్ల మాస సుమా వెంకటేష్, జనగాం కవిత నాయకులు రాళ్ల బండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, నరసింహ, సతీష్, సత్యలక్ష్మి, మల్లికార్జున్, రమేష్, ఉషా కిరణ్, స్వామి, రాజ్ కుమార్, శివ, నర్సింగ్ రావు, విజయ్, రాజు, పృథ్వి, కిట్టు, సంతోష్, భరత్, పవన్, సుధాకర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ ఏజెంట్ లైసెన్సు తప్పనిసరి

**-వ్యవసాయ మార్కెట్ మధిర మరింతఅభివృద్ధి..**

**.-ఏఎంసి చైర్మన్ బండారు నరసింహ రావు...**




**మధిర, మార్చి 25( మన వార్త):**వ్యవసాయ మార్కెట్ కమిటీ, మధిర మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు ప్రతి రోజు జరిగే విధముగా ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి చర్యలు గైకొనుటకూ మార్కెట్ కమిటీ పాలక వర్గము మరియు జిల్లా మార్కెటింగ్ అధికారి, నిర్ణయించినారు . ఈ యొక్క చర్యలలో భాగముగా ఎవరయినా ఔత్సాహికులు కమిషన్ ఏజెంట్ లైసెన్సు పొందాలనుకున్నవారు మార్కెట్ కమిటీ కార్యలయములో కార్యదర్శి ని సంప్రదించి వారి యొక్క ధరఖాస్తును ఇవ్వగలరు . మరియు సమస్త మిర్చి వర్తకులకు తెలియచేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ లైసెన్సు లేని వారు తేదీ 30-04-2026 గడువు లోగా మీ యొక్క లైసెన్సు ధరఖాస్తును సమర్పించగలరనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహ రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తల్లిని హత్య చేసి ఇంట్లోనే పాతిపెట్టిన కూతురు




**-సంవత్సరం తర్వాత వెలుగులోకి వచ్చిన సంచలన ఘటన...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చ్ 25 మన వార్త :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్, భారత నగర్ ప్రాంతంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కన్న తల్లినే హత్య చేసి ఇంట్లోనే పాతిపెట్టిన కూతురు చేసిన ఈ క్రూరకాండ స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. సుమారు సంవత్సరం క్రితం జరిగిన ఈ ఘటన తాజాగా బయటపడడం మరింత షాకింగ్‌గా మారింది. సమాచారం ప్రకారం, మృతురాలి పెద్ద కూతురు ఏడాది క్రితమే తల్లి కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినప్పటికీ, కేసును లోతుగా దర్యాప్తు చేయలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల మృతురాలి వాహనాన్ని అమ్మేందుకు ప్రయత్నించిన సమయంలో అనుమానాలు వ్యక్తమవడంతో అసలు విషయం బయటపడింది. విచారణలో తల్లి హత్యకు గురై ఇంటి ప్రాంగణంలోనే పాతిపెట్టినట్లు తేలింది. ఈ హత్యలో యువతి ప్రియుడు కూడా సహకరించినట్లు పోలీసుల అనుమానం. ప్రస్తుతం పోలీసులు సంఘటన స్థలంలో క్లూస్ టీంతో కలిసి తవ్వకాలు చేపట్టి ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం పాటు ఈ కేసు బయటపడకపోవడం, పోలీసులు సరైన దర్యాప్తు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి. ఈ ఘటన జవహర్ నగర్ ప్రాంతంలో కలకలం రేపింది.

## పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ..

**ఇల్లందకుంట మార్చి 25 (మనవార్త ప్రతినిధి);**బుధవారం ఇల్లందకుంట మండలం వాగొడ్డు రామన్న పల్లె గ్రామంలో



ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చింతం శ్రీలత రాంబాబు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతం శ్రీలత రాంబాబు గారుమాట్లాడుతూ, పాడి రైతులు తమ పశు వులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సుమారు 250కి పైగా పశువులకు టీకాలు వేశారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సర్పంచ్ చింతం శ్రీలత రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కరట్ల పెల్లి అక్షయ రాజు, పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, తిరుపతి జేవివో రవీందర్ ఎల్ ఎస్ ఏ కనకయ్య ఎల్ ఎస్ ఏ ప్రేమ్ కుమార్ ఎల్ ఎస్ ఏ గోపాల మిత్రులు రావుల తిరుపతి కోడం శ్రీనివాస్ మరియు సాయి తేజ, పాడి రైతులు పాల్గొన్నారు.

## రాచపల్లి పాఠశాలకు గర్వకారణం ఇద్దరు విద్యార్థులకు గురుకుల సీట్లు




**ఇల్లందకుంట మార్చి 25 (మన వార్త ప్రతినిధి);**ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో మెరిశారు. ముదురకోల శివరాణి, సిరిచందన హుజూరాబాద్‌లోని ఎంజేపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 5వ తరగతికి ఎంపికైనట్లు హెచ్ఎం రామ్‌రెడ్డి తెలిపారు. గతేడాది కూడా నలుగురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించడం పాఠశాల ప్రతిష్టను పెంచిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లను పాఠశాలకు పంపి పాఠశాల అభివృద్ధి కి తోడ్పడలని కోరారు..

## మా సంతోషి కాలనీలో 20 లక్షల సీసీ రోడ్ పనులకు శ్రీకారం

**-కాలనీలో సమగ్ర అభివృద్ధి పనులు వేగవంతం ప్రజల్లో హర్షం...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 25 మన వార్త :**మచ్చ బొల్లారంలోని మా సంతోషి కాలనీలో అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకున్నాయి. రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ఆర్ బ్ల్యూఏ ) సభ్యుల విజ్ఞప్తి మేరకు 20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ నిర్మాణ పనులకు నేడు ఘనంగా శ్రీకారం చుట్టారు. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలోని ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు, నీటి నిల్వలు కారణంగా రాకపోకలు కష్టతరమయ్యాయి. ఈ నేపథ్యంలో కొత్త సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభం కావడం కాలనీవాసులకు ఉపశమనాన్ని కలిగిస్తోంది. ఈ పార్కులు కాలనీవాసులకు విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతున్నాయి.అదనంగా, చిన్నారుల కోసం ప్రత్యేకంగా పిల్లల ఆట స్థలాన్ని నిర్మించారు. విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని లైబ్రరీ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం కూడా కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతకు క్రీడల ప్రోత్సాహం కల్పించేందుకు వాలీబాల్ కోర్ట్‌ను కూడా నిర్మించారు. ఈ అన్ని సౌకర్యాలు కలిపి కాలనీని ఒక ఆదర్శ నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ అభివృద్ధి పనుల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రహదారి సమస్య పరిష్కారం కావడం వల్ల రోజువారీ జీవనం సులభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఏ సభ్యులు అధ్యక్షుడు ప్రసాద్, నవీన్ యాదవ్, ధర్మేష్, విజయ్ కుమార్, బాలాజీ, మొయినుద్దీన్, అశోక్ కుమార్, ప్రతాప్, ఉషారాణి, సునంద, అంతిమ, నందిని, డాలీ తదితరులు పాల్గొన్నారు. వారు రోడ్ పనుల ప్రారంభాన్ని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నర్సింగ్, లడ్డూ రెడ్డి, ఆనంద్, రమేష్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, రాజేందర్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, దేవా, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, స్వామి, సురేందర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారు కాలనీ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఇదే రోజు సాయంత్రం రైల్వే ఎంప్లాయిస్ కాలనీ సమీపంలోని వీబీ సిటీ వద్ద "LA 5 ఫిట్నెస్ జిమ్"ను ఘనంగా ప్రారంభించారు. ఈ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిమ్ యజమానులు లక్ష్మీనారాయణ (పాటల్) మరియు సాయి కి శుభాకాంక్షలు తెలుపుతూ, యువత ఆరోగ్య పరిరక్షణకు ఇది ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.మొత్తంగా మా సంతోషి కాలనీలో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్థానికులకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందిస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగుతాయని నాయకులు తెలిపారు.

## ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



**ఎల్లారెడ్డిపేట మార్చి 25: (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు, అవగాహన సదస్సులో భాగంగా ఆటో డ్రైవర్స్ సరైన ధ్రువీకరణ పత్రాలు ఉంచుకుని ఆటోలు నడపాలని,ఓవర్ లోడ్ చేయకుండా ఓవర్ లోడు ప్యాసింజర్ ను ఎక్కించుకోకుండా ఆటోలు నడపాలని అన్నారు, ద్విచక్ర వాహనాలు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు, త్రిబుల్ రైడ్ చేయవద్దు అని ఇలా అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్‌గిరి విద్యార్థులకు అసెంబ్లీ సందర్శన

**-ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్య...**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 25 మన వార్త :**మల్కాజ్‌గిరి,విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మల్కాజ్‌గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. దొడ్డి అల్వాల్ సుభాష్ నగర్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 7వ, 8వ, 9వ తరగతుల్లో చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర శాసనసభకు తీసుకెళ్లి ప్రత్యక్షంగా అసెంబ్లీ కార్యక్రమాలను వీక్షించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామ రావు సమక్షంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యార్థులతో కలిసి అసెంబ్లీ గ్యాలరీని సందర్శించారు. అసెంబ్లీ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు కొత్త అనుభవం లభించిందని తెలిపారు.ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెరగడంతో పాటు, భవిష్యత్తులో మంచి ప్రజా ప్రతినిధులుగా ఎదగాలనే స్ఫూర్తి కలిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రేణుక దేవి, వాసుమతి, శారద పాల్గొన్నారు. అదనంగా స్థానిక నాయకులు నేమూరి శ్రీధర్ గౌడ్, సురేష్, సురేందర్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తంగా ఈ అసెంబ్లీ సందర్శన విద్యార్థులకు ఒక విలువైన విద్యా అనుభవంగా నిలిచిందని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## జిల్లా సర్పంచ్ల పోరం ప్రచార కార్యదర్శిగా చోక్ల తండా సర్పంచ్...




**-భూక్యా రాజారామ్ నాయక్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 25** యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శిగా నూతనంగా ఎన్నోకోబడిన సర్పంచ్ల పోరంలో తుర్కపల్లి మండలంలోని చోక్ల తండా సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితు లైనారు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి , సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధని భూమన్న , సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అనునిత్యం సర్పంచ్ల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ , తుర్కపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి , రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు మొలంగూర్ గ్రామస్తుల పేరిట ఆహ్వాన పత్రిక అందజేత



**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం చారిత్రాత్మకమైన మొలంగూర్ ఖిల్లాను సందర్శించాలని మొలంగూర్ గ్రామస్తుల ఆహ్వాన పత్రిక పేరిట బుధవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ ఆహ్వాన పత్రిక అందజేశారు.మొలంగూర్ గ్రామంలో ఖిల్లా కు సంబంధించిన మిద్దె గోడల స్థలం 2 ఎకరాల 10 గుంటల భూమి ఆక్రమణకు గురైందని, గ్రామంలో 703 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఈ స్థలంలో ఇండ్లు నిర్మించుకునేందుకు పేదలకు ఇండ్లు కేటాయించాలని ఆహ్వాన పత్రికలో ముద్రించారు.గ్రామంలో అక్రమనకు గురైన మిద్దె గోడల లోపల స్థలం స్వాధీనం చేసుకొని సోలార్ పవర్ ప్లాంట్,పార్క్ నిర్మించాలని ఇందుకుగాను గ్రామాన్ని సందర్శించాలని ఆహ్వాన పత్రిక మొలంగూర్ గ్రామానికి చెందిన టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్ అందజేశారు.కాగా ఆహ్వాన పత్రిక అందుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొలంగూర్ ల ఖిల్లాను సందర్శించి అక్రమనకు గురైన స్థలాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు గణేష్ పేర్కొన్నారు.

## సిరికొండలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు పంచాయతీ అనుమతి తప్పనిసరి అని సర్పంచ్ హెచ్చరిక



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త)మార్చ్ 25** సిరికొండ గ్రామపంచాయతీలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని తాపీ మేస్త్రీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టే ప్రతి కొత్త ఇల్లు, ప్రహరీ గోడలు లేదా ఇతర నిర్మాణాలన్నీ గ్రామపంచాయతీ అనుమతి తీసుకున్న తర్వాతే ప్రారంభించాలని స్పష్టంగా సూచించారు.అలాగే కొత్త గృహాల నిర్మాణంలో మెట్లు లేదా ర్యాంపులు రోడ్లపైకి నిర్మించకూడదని హెచ్చరించారు. డ్రైనేజీలపై లేదా రోడ్లపై అక్రమంగా నిర్మాణాలు చేపడితే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని తొలగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిరికొండ గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్, ఉప సర్పంచ్ గ్రామ శోభన్, పంచాయతీ కార్యదర్శి వినీల్, వార్డు సభ్యులు శంకర్, తాపీ మేస్త్రీలు మరియు వారి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కన్నుల పండగగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం

**-స్వామివారిని దర్శించుకున్న సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి..**

**ఎల్లారెడ్డిపేట మార్చి 25 : (మన వార్తా ప్రతినిధి )** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత



శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం కన్నుల పండగగా జరిగింది, ఐదు గంటలకు సుప్రభాతం 6, గంటలకు గరుడసేవ ఎనిమిది గంటలకు పాతకాల పవనం 9,గంటలకు బలిహరణం ఒంటిగంటకు పూర్ణహృతి రతబల్లి రథ ప్రతిష్ట కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల రఘురాం శర్మ బుగ్గ ఆంజనేయ శర్మ ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ రవీందర్ శర్మ నరహరి శర్మ బుగ్గ కృష్ణమూర్తి శర్మ రాము శర్మ వైభవంగా జరిగాయి, ఈ సందర్భంగా సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి స్థానిక సర్పంచ్ కుండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఏఎంసి చైర్మన్ షేక్ సబీరా బేగం గౌస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి నాయకులు గూడ విజయ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి గుర్రాల రాజిరెడ్డి బండారి బాల్రెడ్డి స్వామివారిని ప్రజాప్రతినిదులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా రాచర్ల గొల్లపల్లి ఆర్టీసీ ఉద్యోగి గోగూరీ శంకర్ రెడ్డి దంపతులు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు, సాయంత్రం 7 గంటలకు స్వామివారి ని రథోతం పై ప్రతిష్టించి ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం జరిపారు, శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తి పాటలతో భజన కార్యక్రమాలు జరిగాయి, ఆలయ కమిటీ వారు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు,

## 12 వ వార్డ్ కౌన్సిలర్ నరసింహారెడ్డికి ఘన సన్మానం

**-ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది - ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి ...**

**గజ్వేల్ మార్చ్ 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఇటీవల ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



పాలకవర్గం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజల మెప్పు పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి కౌన్సిలర్ గా అపూర్వ విజయం సాధించిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్ వెస్లీ,మార్కెట్ కమిటి పాలక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**-కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ అనుముల సంధ్యారాణి..**

**వాజేడు మార్చి 25 మనవార్త** మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను చంద్రుపట్ల



గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి,నవీన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఎన్ ఆర్ఈజీఎస్ ( ఉపాధి హామీ పథకం ) నిధుల నుండి 20 లక్షల రూపాయలు చంద్రుపట్ల గ్రామంలో సిమెంట్ రహదారుల నిర్మాణానికి మంజూరు అవడంతో మంగళవారం రోజున నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైని ప్రసన్న,6 వార్డ్ సభ్యులు బాగుతూ ప్రభాకర్,గ్రామస్తులు గోగు నర్సింహారావు,చిడుముల వెంకటి,జిమడ అంజయ్య, యగ్గడి కిషోర్,వనపర్తి మోహన్ రావు,కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ ఖిల్లా పరిసరాల్లో గుప్త నిధుల తవ్వకాలు...



**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ ఖిల్లా పరిసరాల్లో గుప్త నిధుల తవ్వకాల ఆనవాల్లు బుధవారం వెలుగు చూసింది.అతి చారిత్రాత్మకమైన మొలంగూర్ ఖిల్లా పరిసరాల్లో అభయాంజనేయ స్వామి విగ్రహం సమీపంలో గుప్త నిధుల కోసం మంగళవారం అర్ధరాత్రి కొంతమంది వాహనంలో రావడంతో గ్రామంలో కలకలం రేగింది.అయితే గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన దుండగులు చాకచక్యంగా గ్రామస్తుల కళ్ళుగప్పి బయటపడినట్లు సమాచారం.బుధవారం గ్రామస్తులు వెళ్లి చూడడంతో గుప్త నిధులు తవ్విన పరిసరాల్లో పరిశీలించగా గొయ్యి ఏర్పడడంతో గుప్తనిధులు లభించినట్లు అనుమానాలు రేకెత్తించాయి.కాగా గ్రామస్తులు కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించగా అదే అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఖిల్లాను సందర్శించినట్లు సమాచారం.

## పాలడైరి ని సందర్శించిన చాణక్య కళాశాల విద్యార్థులు



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి);** ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం కరీంనగర్ మిల్క్ డైరీ నుస్తులాపూర్ ప్లాంట్ 2 లక్షల లీటర్లు మిల్క్ ప్రొడక్షన కెపాసిటీ ప్లాంట్ ను సందర్శించారు. ఇందులో అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ రైతుల నుండి పాల సేకరణ, పాశ్చరైజేషన్, పాల పదార్థాల తయారీ,మరియు ప్యాకింగ్ విధానము అధునాతన కంప్యూటర్ టెక్నాలజీ తో రోజుకు 1,50,000 లీటర్ల పాలను సప్లై చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం విద్యార్థులకు ప్రాక్టికల్ గా వివరించారు. ప్రిన్సిపల్ వంశీకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో ఉత్తమ విద్యతో పాటు విద్యార్థుల సృజనాత్మక పెరుగుదల కోసం ఇండస్ట్రియల్ టూర్స్ విజిట్ చేయడం జరిగిందిని చెప్పారు. ఇందులో మా విద్యార్థులు ఎన్నో విషయాలను నేర్చుకున్నారని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఏకైక డిగ్రీ కళాశాలగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్రెడ్డి, చిరంజీవి, శివ,కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోల స్నేహకు శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం....




**రాజన్న సిరిసిల్ల మార్చి 25 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనికి హైదరాబాదులోనీ రవీంద్ర భారతి లో అందించడం జరిగింది.చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి పాడి జానపద గేయాలతో రాణిస్తున్న కోల స్నేహ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం , నేరేళ్ళ వాస్తవ్యురాలు అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని తల్లి తండ్రులు విజయ మల్లేశం, భర్త వినయ్ కుమార్, అత్త మామలు,తన సోదరుడు ఇచ్చోడ శేఖర్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో అందుకోవడం జరిగింది.తన విజయానికి తల్లి తండ్రులు విజయ మల్లేశం,భర్త వినయ్ కుమార్,సోదరుడు ఇచ్చోడ శేఖర్ అని తెలియజే సింది.

## అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు...



**-రూ. 6.07 లక్షల ఆదాయం..**

**వేములవాడ మార్చి 25 (మన వార్త )**వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. గత 8 నెలల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా, ఆలయానికి మొత్తం రూ. 6,07,481 (ఆరు లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై ఒకటి) ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శరాజమౌళి సమక్షంలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ( ఈవో) ఉడుతల వెంకన్న, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపులో సిరిసిల్ల సత్యసాయి సేవ సమితి సభ్యులు మరియు స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సేవలను అందించారు. స్వామివారిపై భక్తులకున్న అచంచలమైన విశ్వాసానికి ఈ ఆదాయమే నిదర్శనమని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వేసవిలో విద్యుత్ అంతరాయం కాకుండా కొత్త ఫైడర్..



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని మేదర్వాడలోని బస్టాండ్ వెనకల ఉన్న 100 కే వి ఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కే వి ఏ కు మార్చి కొత్తగా ఫిడ్ వేశారు. ఈ వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు రాకుండా, ప్రజలకు నిరంతర సరఫరా అందించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) జన్మికుంట , వార్డ్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ అప్‌గ్రేడ్ వల్ల ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సేవల్లో ఇబ్బందులు తగ్గి, సౌకర్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## పాలకుల వివక్షకు వ్యతిరేకంగా-కదంతొక్కిన కలం కార్మికులు..

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య...**

**హైదరాబాద్,మార్చి 25( మన వార్త ప్రతినిధి):**జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార,




పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉ మామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

## 4 నుండి 6 తేదీ వరకు బీరమయ్య జాతర


బీరమయ్య జాతర
లోటపెటగండి, (టేకులగూడెం గ్రా)
ఆహ్వాన శుభపత్రిక
ది. 04-04-2026 శనివారం ఉదయం నుండి
ది. 06-04-2026 సోమవారం ఉదయం వరకు
నిత్య కార్యక్రమములు

**వాజేడు మార్చి 25 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామ కమిటీ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ, ఛత్తీస్గఢ్,మహారాష్ట్ర బోర్డర్ లోటపేట గండిలో కొలువై ఉన్న శ్రీ బీరమయ్య ( బిష్మశంకరుడు )వెలసిన జాతరను 4 ఏప్రిల్ శనివారం ఉదయం నుండి 6 ఏప్రిల్ శనివారం ఉదయం 2026 వరకు జరుగుతుంది అని దేవాలయ కమిటీ ఆహ్వాన శుభా పత్రికలో ప్రచురించారు.ఈ ప్రాంతంలో బీరమయ్యదేవుడు అంటరాని 4 శనివారం రోజున మూడు రాష్ట్రల నుండి భక్తులు లోటపేట గండిలో జరిగే జాతరకు చేరుకుంటారని, కడెకల్ నుండి లక్ష్మిదేవర, పెద్దగంగారాం గ్రామంలో వెలసిన సరలమ్మ అమ్మవార్లు చేరుకుంటారని,రాత్రి 8 గంటల నుండి మెల్లం చెప్పుడుతో కోయడ్యాన్సులు,కోలాటములు, తెల్లవారుజామున వరకు జరుగుతుంది.5 తేది ఆదివారం రోజున కట్నకానుకలు,మొక్కులు చెల్లించుకుంటారు.6 తేది సోమవారం రోజున ఎవరి గ్రామాలకు వారు వెళ్తారు.ఆహ్వాన పత్రికలో బద్రాచలం,వరంగల్ ప్రాంతల నుండి బస్సు సౌకర్యం జాతర వద్దకు ఉంటుందని తెలిపారు.ఆలయ కమిటీ యలం అచ్చయ్య,టేకులగూడెం జీపీ మాజీ సర్పంచ్ వాసం కృష్ణవేణి, సర్పంచ్ చిడెం బాలక్రిష్ణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

## అండర్ డ్రైనేజీ మున్సిపల్ చైర్మన్ పరిశీలన..



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలని మురికి కాలువ సమస్య తో వర్షాల కారణంగా ఇళ్లలో నీరు చేరుతుందని, సమస్య పరిష్కారం కోసం శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలనికి వెళ్ళే అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లోపలికి వెళ్ళి డ్రానేజీ యొక్క పరిస్థితినీ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రైనేజీ రెండువైపుల నుండి వస్తున్న మురికి నీటితోపాటు ప్రజలు వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్,కవర్స్,సంచులు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల కొన్నిచోట్ల డ్రైన్ దెబ్బతినడం జరిగిందని అన్నారు.రాబోయే వర్షకాలంలో ప్రజలకు ఎలాంటి వరదనీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్, వద్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## లోటస్ పాండ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..



**జమ్మికుంట, మార్చి25( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో ని లోటస్ పాండ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసంస్థగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సందర్భంగా విద్యార్థులు అందించిన నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతీకగా గ్రాడ్యుయేషన్ గౌన్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేసి వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతంగా సాగాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, పిన్నకిల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, టీచర్లు కవిత, హైమవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేములవాడలో శ్రీ రామ కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు - పార్కింగ్ ప్రాంగణం పరిశీలించిన ఈవో



**వేములవాడ మార్చి 25 (మన వార్త )**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు.కళ్యాణం జరగనున్న వేదిక, చలవ పందిళ్లు, ఎల్‌సీడీ స్క్రీన్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, అన్నప్రసాదం పంపిణీ చేసే ప్రదేశం, కళ్యాణం అనంతరం ఓడి బియ్యం సమర్పించి దర్శనానికి వెళ్లే మార్గం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే భక్తులు వేదిక ముందు కూర్చునేలా ఏర్పాటు చేసిన సెక్టార్లు, త్రాగునీటి సదుపాయం, శానిటేషన్, బారికేడ్లు, ప్రవేశ ద్వారాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు.రామకళ్యాణానికి ఒక్కరోజు ముందే పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు భీమేశ్వర స్వామి ఆలయంలో బాగా దర్శనం అవుతుందా చేసుకుంటున్నారో కూడా ఈవో పరిశీలించారు.కళ్యాణోత్సవానికి చేసిన ఏర్పాట్లపై భక్తులతో మాట్లాడి, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

**-డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు...**

**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.....**

**వేములవాడ మార్చి 25 (మన వార్త )**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ



పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు బుధవారం కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెన్షనర్స్ వ్యాలిడేశన్ చట్టానికి వ్యతిరేకంగా నిరసన..



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షనర్స్ వ్యాలిడేశన్ బిల్లు చట్టశీ కావడం పట్ల వ్యతిరేకిస్తూ పెన్షనర్లు నల్ల బ్యార్జి లతో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ బిల్లు పెన్షనర్లకు పెనుభూతగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మండల సంఘం బాద్యులు,సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కే . శ్రీధర్ రావు,జనరల్ సెక్రటరీ బి . విట్టల్ రావు,ఉపాధ్యక్షురాలు జే . రాధా,గౌరవ అధ్యక్షులు డి . రామనాథం,వైస్ ప్రెసిడెంట్ వై. రమణ రెడ్డి,ట్రీసురేర్ డి .సాంబయ్య,ఆర్గనైసింగ్ సెక్రటరీ ఐత సుధాకర్,పబ్లిసిటీ సెక్రటరీ కే . మాధవ రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ కే .మొగిలియ్య,భావన ఋషి ,కే .కేదారిశ్వర్ ,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి

**-ఈ రోడ్డులో ఎంతో మంది వాహనదారులకు ప్రమాదం...**



**గజ్వేల్ మార్చ్ 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి పార్థిశ్వర ఆలయం నుండి ఆంధ్రా బ్యాంక్ వరకు బీటీ రోడ్డు గుంతల మయం అయి, వాహనదారులకు ఇబ్బందిగా మారింది, గతంలో ఇక్కడ ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, గాయాలు అయి హాస్పిటల్ పాలైన సందర్భాలు,కోకొల్లలు, రోడ్డు రిపేరు ఎవరికి పట్టని వైనం,చోద్యం చూస్తున్న అధికారులు నాయకులు, వెంటనే రోడ్డుపైన ఏర్పడ్డ గుంటలను పూడ్చాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పనులు అన్నీ పూర్తయ్యాయి కానీ, ఒక్క పాలిటెక్నిక్ వద్ద జంక్షన్ మాత్రం పెండింగ్, ఆ రోడ్డు కూడా వెంటనే పూర్తి చేయాలని, గజ్వేల్ బస్టాండ్ త్వరలో పూర్తి చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు,,

## వృద్ధ దంపతులపై సుత్తితో దాడి 5 తులాల బంగారం దోపిడీ...

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్...**



**చిన్న శంకరంపేట మార్చి 25( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో మధ్యాహ్నా సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు. దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎసై నారాయణ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మట్టి గిన్నెలు ఆరోగ్యానికి సహజమైన ఎంపిక



**ప్రాంతీయం,** ఇటీవల కాలంలో మట్టి గిన్నెల వినియోగం మళ్లీ పెరుగుతోంది. ఒకప్పుడు ప్రతి ఇంట్లో కనిపించే ఈ గిన్నెలు, ఇప్పుడు ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో తిరిగి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సహజ పదార్థాలతో తయారయ్యే మట్టి గిన్నెలు, ఆహారాన్ని సురక్షితంగా వండేందుకు ఉత్తమమైన ఎంపికగా భావించబడుతున్నాయి. మట్టి గిన్నెలలో వండిన ఆహారం ప్రత్యేక రుచిని అందిస్తుంది. మెల్లగా వండే ప్రక్రియ వల్ల పోషకాలు ఎక్కువగా నిల్వ ఉంటాయి. అలాగే, మట్టి గిన్నెలు వేడిని సమంగా పంచి, ఆహారాన్ని సాఫ్ట్‌గా, రుచిగా తయారు చేస్తాయి. పులుసులు, కూరలు, అన్నం వంటి వంటకాలకు ఇవి మరింత రుచిని తెస్తాయి. ఆరోగ్యపరంగా కూడా మట్టి గిన్నెలు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. రసాయనాలు లేకుండా తయారవ్వడం వల్ల శరీరానికి హానికరం కాదు. అల్యూమినియం, ప్లాస్టిక్ పాత్రలతో పోలిస్తే మట్టి గిన్నెలు ఆరోగ్యానికి సురక్షితమైనవి. నీటిని కూడా మట్టి కుండలో నిల్వ చేస్తే సహజంగా చల్లబడుతుంది. పర్యావరణ పరిరక్షణలో కూడా మట్టి గిన్నెలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి పూర్తిగా సహజంగా కరిగిపోతాయి కాబట్టి కాలుష్యం తగ్గుతుంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో ఇవి మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయి. సంప్రదాయాన్ని కాపాడుతూ, ఆరోగ్యాన్ని మెరుగుపరచాలంటే మట్టి గిన్నెల వినియోగాన్ని ప్రోత్సహించడం అవసరం.

## మిగడ ఫేస్ ప్యాక్ సహజంగా మెరిసే చర్మానికి సులభ పరిష్కారం



**డెస్క్,** సహజసిద్ధమైన అందాన్ని కోరుకునే వారికి మిగడ ఫేస్ ప్యాక్ ఒక ఉత్తమ ఎంపికగా మారుతోంది. పాలు మరిగించిన తర్వాత పైభాగంలో ఏర్పడే మిగడలో సహజ కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందించి, పొడిబారిన చర్మాన్ని మృదువుగా మార్చడంలో సహాయపడతాయి. మిగడ ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. ఒక స్పూన్ మిగడలో కొద్దిగా పసుపు, తేనె లేదా నిమ్మరసం కలిపి ముఖంపై అప్లై చేయాలి. 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మం తేలికగా, తాజాగా కనిపిస్తుంది. ఈ ప్యాక్ చర్మాన్ని లోతుగా శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మిగడలో ఉన్న పోషకాలు చర్మానికి పోషణ అందించి, ముడతలను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి. ఇది చర్మాన్ని మృదువుగా చేసి, సహజ కాంతిని పెంచుతుంది. ముఖ్యంగా పొడి చర్మం ఉన్నవారికి ఇది ఎంతో ఉపయోగకరం. క్రమం తప్పకుండా ఉపయోగిస్తే చర్మం ఆరోగ్యంగా మారుతుంది. అయితే, ఆయిల్ స్కిన్ ఉన్నవారు మిగడను ఎక్కువగా ఉపయోగించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా చిన్న భాగంలో పరీక్ష చేసి ఉపయోగించడం మంచిది. సహజంగా అందాన్ని మెరుగుపరుచుకోవాలంటే మిగడ ఫేస్ ప్యాక్ మంచి పరిష్కారంగా నిలుస్తోంది.

## చెనగలు చవకలో లభించే ఆరోగ్య భండారం



**డెస్క్,** మన రోజువారీ ఆహారంలో కీలక స్థానాన్ని సంపాదించిన చెనగలు, పోషక విలువల పరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పప్పుధాన్యం. తెల్ల చెనగలు, నల్ల చెనగలు అనే రెండు రకాలుగా లభించే ఇవి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, ఐరన్, మాగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు సమృద్ధిగా ఉండటంతో చెనగలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. చెనగల్లో ఉన్న ఫైబర్ శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల మధుమేహంతో బాధపడేవారికి చెనగలు మంచి ఆహారంగా భావించబడుతున్నాయి. అలాగే, ఇవి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా చెనగలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తనాళాలను శుభ్రంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అంతేకాకుండా, చెనగల్లో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా చెనగలు తీసుకుంటే శరీరానికి అవసరమైన హీమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. రోజువారీ ఆహారంలో చెనగలను చేర్చడం చాలా సులభం. నానబెట్టి ఉడికించి సలాడ్‌లుగా, స్నాక్స్‌గా లేదా కూరల రూపంలో తీసుకోవచ్చు. అయితే, మితిమీరిన మోతాదులో తీసుకుంటే గ్యాస్ సమస్యలు రావచ్చు కాబట్టి పరిమితంగా తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే చెనగలను ఆహారంలో భాగంగా చేసుకోవడం సముచితం.

# రాకాస' విజువల్ వండర్

## థియేటర్లలో తప్పక చూడాల్సిన సినిమా!




**హైదరాబాద్,**జీ స్టూడియోస్ సమర్పణలో, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మించిన భారీ చిత్రం 'రాకాస' ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే టీజర్, గ్లింప్స్, పాటలతో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా గురించి దర్శకురాలు మానస శర్మ కీలక విషయాలు వెల్లడించారు. 'రాకాస' సినిమా ప్రేక్షకులకు పూర్తిగా కొత్త తరహా థియేట్రికల్ అనుభూతిని అందిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.తన సినీ ప్రయాణం గురించి మాట్లాడిన మానస శర్మ, యూట్యూబ్‌లో సంచలనం సృష్టించిన 'మ్యాడ్ హౌస్'తో తన కెరీర్ ప్రారంభమైందని, ఆ తర్వాత పలు వెబ్ సిరీస్‌ల ద్వారా అనుభవాన్ని సంపాదించి, ఇప్పుడు 'రాకాస'లాంటి భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించే స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ఈ అనుభవం వల్లే సినిమాను అత్యున్నత నాణ్యతతో తెరకెక్కించగలిగానని చెప్పారు.సినిమా మేకింగ్ పరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, ముఖ్యంగా సెకండాఫ్‌లో ఉండే భారీ గ్రాఫిక్స్ సన్నివేశాల కోసం ముందుగానే ప్రణాళిక రూపొందించి, షూటింగ్ మరియు వీఎఫ్ఎక్స్ పనులను సమాంతరంగా పూర్తి చేశామని వివరించారు. దీంతో సమయం ఆదా కావడంతో పాటు, అవుట్‌పుట్ నాణ్యత కూడా మెరుగుపడిందన్నారు.సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ అందించిన సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయని, విజువల్స్‌తో కలిసిపోతూ ప్రేక్షకులకు ఒక అందమైన అనుభూతిని అందిస్తాయని పేర్కొన్నారు. నిర్మాత నిహారిక కొణిదెల ఈ ప్రాజెక్ట్‌కు ఇచ్చిన సహకారం మరువలేనిదని, కథ విన్న వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, సినిమా వేగంగా పూర్తయ్యేలా సహకరించారని చెప్పారు.బడ్జెట్‌పై వస్తున్న వార్తల గురించి స్పందిస్తూ, ప్రతి సినిమాలో కొన్ని హెచ్చుతగ్గులు సహజమని, కానీ తాము అనుకున్న పరిమితుల్లోనే అత్యుత్తమ నాణ్యతను అందించామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రేక్షకులను అలరించే వినోదాత్మక కథలతో ముందుకు వస్తానని మానస శర్మ తెలిపారు.మొత్తానికి 'రాకాస' చిత్రం విజువల్ వండర్‌గా ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించడమే కాకుండా, కొత్త తరహా కథనం, అద్భుతమైన మేకింగ్‌తో టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఏడాది తర్వాత ఓటీటీలోకి హారర్ థ్రిల్లర్




**హైదరాబాద్,**సాధారణంగా థియేటర్లలో విడుదలైన సినిమాలు కొన్ని వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేస్తుంటాయి. అయితే తాజాగా ఓ హారర్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం మాత్రం విడుదలైన దాదాపు ఏడాది తర్వాత డిజిటల్ వేదికపైకి రావడం ఆసక్తికరంగా మారింది. గత ఏడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ భాషల్లో విడుదలైన ఈ సినిమా, తన భయానక వాతావరణంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.ఈ సినిమా కథ మొత్తం ఒక మెడికల్ కాలేజీ చుట్టూ తిరుగుతుంది. మున్నార్ ప్రాంతంలో ఉన్న ఈ కాలేజీలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ప్రారంభమవుతుంది. ఒక్కో మరణం వెనుక అర్థంకాని పరిస్థితులు ఉండటంతో కాలేజీపై అనుమానాలు పెరుగుతాయి. మృతదేహాలపై కనిపించే విచిత్రమైన గుర్తులు ఈ మిస్టరీని మరింత భయానకంగా మారుస్తాయి.ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యం ఈ రహస్యాన్ని చేధించేందుకు రూబాన్ అనే ప్రొఫెషనల్ ఘోస్ట్ హంటర్‌ను పిలుస్తుంది. అతను ఆధునిక శాస్త్రీయ పరికరాలతో అక్కడి వాతావరణాన్ని పరిశీలిస్తూ, ఆత్మల ఉనికిని గుర్తించడానికి ప్రయత్నిస్తాడు. విచారణలో భాగంగా విద్యార్థుల మరణాల వెనుక ఒక అద్భుతమైన, కానీ భయానకమైన నిజం దాగి ఉందని తెలుసుకుంటాడు. ముఖ్యంగా ఒక వింత శబ్దం కారణంగానే ఈ మరణాలు జరుగుతున్నాయని అతను గుర్తిస్తాడు.కేసును లోతుగా పరిశీలించగా, దాదాపు ఇరవై ఏళ్ల క్రితం ఇదే కాలేజీలో ఒక సంగీత ఉపాధ్యాయురాలు అనుమానాస్పదంగా మరణించిన విషయం బయటపడుతుంది. ఆమె మరణానికి కాలేజీ సిబ్బందే కారణమై ఉంటారనే అనుమానం తలెత్తుతుంది. ఆ సంఘటనతోనే ఈ భయానక పరిణామాలకు ఆరంభమై ఉండవచ్చని కథ సూచిస్తుంది.ఇక రూబాన్ ఆ ఆత్మను ఎలా ఎదుర్కొన్నాడు? విద్యార్థుల ప్రాణాలను ఎలా కాపాడాడు? ఆ సంగీత ఉపాధ్యాయురాలి కథలో ఉన్న అసలు ట్విస్ట్ ఏమిటి? అన్నది తెలుసుకోవాలంటే ఈ హారర్ థ్రిల్లర్‌ను ఓటీటీలో తప్పక చూడాల్సిందే.భయానక నేపథ్యం, కొత్త కాన్సెప్ట్, ప్రత్యేకమైన శబ్ద వినియోగం ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో మంచి స్పందన పొందిన ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీలో మరింత మంది ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉంది.

# పంత్ ఆట తీరు మారాలి లేకుంటే కష్టమే: ఆకాశ్ చోప్రా



**న్యూఢిల్లీ,** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఆట తీరు మారకపోతే భవిష్యత్తు కష్టమవుతుందని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా హెచ్చరించాడు.గత ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు పంత్ నాయకత్వంలో పెద్దగా రాణించలేకపోయింది. 14 మ్యాచ్‌లలో కేవలం 6 విజయాలతో ఏడో స్థానానికి పరిమితమైంది. వ్యక్తిగతంగా కూడా పంత్ ఫామ్‌లో లేకపోవడం ఆందోళన కలిగించింది. 13 మ్యాచ్‌ల్లో కేవలం 269 పరుగులు మాత్రమే చేయగలిగాడు.ఈ నేపథ్యంలో స్పందించిన ఆకాశ్ చోప్రా, పంత్‌పై వస్తున్న విమర్శలు సమంజసమేనని పేర్కొన్నారు. "రిస్కీ షాట్లు ఆడటం అనే అలవాటులో పంత్ ఇరుక్కుపోయాడు. తన ఫామ్‌ను తిరిగి తెచ్చుకోవడంపై దృష్టి పెట్టడం లేదు. ఇదే కొనసాగితే జట్టులో స్థానం దక్కడం కష్టమే" అని వ్యాఖ్యానించాడు.అలాగే టీ20 జట్టులో పోటీ కూడా పెరిగిందని ఆయన గుర్తుచేశాడు. ఓపెనర్‌గా, వికెట్‌కీపర్‌గా సంజు శాంసన్, అలాగే మరో యువ ఆటగాడు ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణిస్తున్నారని చెప్పాడు.ప్రస్తుతం పంత్ మళ్లీ జాతీయ జట్టులో చోటు సంపాదించాలంటే ఈ ఐపీఎల్ సీజన్ చాలా కీలకమని చోప్రా అభిప్రాయపడ్డాడు. మాజీ స్టార్ యువరాజ్ సింగ్ మార్గదర్శకత్వంలో ప్రాక్టీస్ చేయడం మంచి పరిణామమని, ఈసారి తప్పకుండా సత్తా చాటాల్సిన అవసరం ఉందని సూచించాడు.

# ఎస్ఆర్‌హెచ్‌లో మరో డేంజరస్ ప్లేయర్

## బౌలర్లకు ఇక బడితపూజే



**హైదరాబాద్,**ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ శిబిరంలో ఒక యువ సంచలనం సృష్టిస్తున్నాడు. పంజాబ్‌కు చెందిన యువ హిట్టర్ సలీల్ అరోరా తన పవర్ హిట్టింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు.గత వేలంలో రూ. 1.50 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ ఈ యువ ఆటగాడిని దక్కించుకుంది. దేశవాళీ క్రికెట్‌లో ఇప్పటికే తన ప్రతిభను చూపించిన సలీల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన శక్తిని ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నాడు.ఇటీవల జరిగిన ఇంట్రా-స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో సలీల్ అరోరా విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 13 బంతుల్లోనే 40 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ముఖ్యంగా వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు బాదడం విశేషం.ఈ ప్రదర్శనపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసలు కురిపించారు. అతడి బ్యాటింగ్ చూసి క్రికెట్ నిపుణులు మరో అభిషేక్ శర్మలా మారే సామర్థ్యం ఉందని అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ఎస్ఆర్‌హెచ్‌కు సలీల్ చేరిక మరింత బలం చేకూర్చింది. ఈ సీజన్‌లో బౌలర్లకు ఈ యువ హిట్టర్ పెద్ద తలనొప్పిగా మారే అవకాశం కనిపిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com